పాలల్లో కెమికల్ వాడుతూ..

విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

మెహిదీపట్నం, ఏప్రిల్ 21: పాలల్లో తెలుపు రంగు పెరిగి, చిక్కదనం వచ్చేందుకు అమ్మోనియా సల్ఫేట్‌ను కలిపి విక్రయిస్తున్న ముగ్గురిని హబీబ్‌నగర్ పోలీసులు ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 80 లీటర్ల పాలు, అమ్మోనియా సల్ఫేట్, కేసర్ ఎల్లో కలర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాంబాబు కథనం ప్రకారం.. కింగ్‌కోఠికి చెందిన ప్రభాకర్ రెడ్డి(40), గాంధీ భవన్ ప్రాంతానికి చెందిన సంతోష్ సదా (25), జియాగూడకు చెందిన పవన్(24) ఒక ముఠాగా ఏర్పడ్డారు. పాలల్లో తెలుపు రంగు పెరగడానికి, చిక్కదనం కోసం అమ్మోనియా సల్ఫేట్‌ను కలిపి.. కల్తీ పాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆగాపుర అంబేద్కర్ నగర్‌లోని ఓ ఇంట్లో పాలను కల్తీ చేస్తున్నట్లు సమాచారం అందుకున్న హబీబ్‌నగర్ ఎస్ఐ శివ తన బృందంతో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం ముగ్గురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001, BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

226th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **29.04.2024**. The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin **at 01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **22.04.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice.

Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.

HIMAYATHNAGAR BRANCH: (1) 787/21682, Ms B.Meghana, Gowliguda, Nampally, Hyd. (2) 787/21713, Mr V.Ravinder, H.No.3-6-70/26, Basheerbagh, Hyd. **MASAB TANK BRANCH:** (1) 785/3357, Mr M.David Sam Roy, G1, Shanthi Apts, Vijayanagar Colony, Hyd. (2) 787/25631, Mr Shaik Abdul Haneef, H.no.13-1-1234/30/A, Sarwar Nagar, Jhihar. (3) 787/25671, Nasreen Sulthana, 7-2-271/1 S R T 50 Sanath nagar, Hyderabad. **DILSUKHNAGAR BRANCH:** 787/25794, Mrs Siddapuram Jayasree, H.No.16-2-754/A/28, Apau Colony, Gaddiannaram, DSNR, Hyd. **CHARMINAR BRANCH:** (1) 787/34046, Mr Sayeed Bin Aslam, H.No.19-2-24/8/A/1, Ali Bagh, Charminar, Hyd. (2) 787/34106, Mrs Mehraj Unnisa, Jahanuma, Acchi Reddy Nagar, Hyd. (3) 787/34217, Mrs Ahmed Unnisa, Tola Saab Ki Galli, Yakutpura, Hyd. (4) 787/34240, Mr Mohammed Abdul Bari, Elchi Baig Kaman, Miralam Mandi, Hyd. (5) 787/34259, Mr Khaja Mohamoodul Hassan, Kamele Ke Masjeed, Yakutpura, Hyd. (6) 787/34261, Mrs Ahmed Unnisa, Tola Saab Ki Galli, Yakutpura, Hyd. **LALAPET BRANCH:** (1) 787/6039, Mrs Ponnala Neelima, Indira Nagar Colony, Near Pochamma Temple, Lallaguda, Sec-bad. (2) 787/6040, Mr Shanigaram Ramesh, Alugaddabavi, Mettuguda, Sec-bad. **VENGAL RAO NAGAR BRANCH:** (1) 785/4420, Mr M.Venkata Ratnam, Pachavati Apts, Block No.4, Sy.No.175, Hyd. (2) 785/4424, Mr Anterved Balakrishna, Rahamath Nagar, Yousufguda, Hyd. (3) 785/4426, Mr Kunaparaju Rama Linga Raju, Bhavyas Anandam Apts, Nizampet Road, Kukatpally, Hyd. (4) 787/25180, Mrs Razia Begum, Vengal Rao Nagar, Sanjeeva Reddy Nagar, Hyd. **KAMALA NAGAR BRANCH:** (1) 785/7695, Mrs keesarla Hemalatha, H.No.4-12-298, High Court Colony, V.Puram, Hyd. (2) 785/7705, Mr Suriti Rameshwar, P.No.15, Dwarakamai Nagar, V.Puram, Hyd. (3) 787/32811, Mr Bandameedi Laxma Reddy, H.No.1-10, Torrur Village, Hayathnagar, RR Dist. (4) 787/32845, Ms Shaik Sushmi, P.no.14B, Bhulaxmi Nagar, V.Puram, Hyd. (5) 787/32857, Mr Singireddy Narsi Reddy, P.No.90/N, Peddamberpet, Rd.No.2, Hayathnagar, RR Dist. (6) 787/32878, Mr Tekumudi Lova, P.No.103, Gowthami Nagar, Saheb Nagar, Hyd. (7) 787/32927, Mr Kadali Sri Harsha, C-823, NGOs Colony, V.Puram, Hyd. (8) 787/32938, Mr Kadinti Obilesu S/o Kadinti Chandrashekhar, P.No.80, Dwarakamayi Nagar, V.Puram, Hyd. (9) 787/32975, Mr V.Darshan, H.No.4-1-19, Amangal, Hayathnagar, RR Dist. (10) 787/32979, Mrs Diti Deepa Rani, H.No.6-261, Kuntloor, Hayathnagar, RR Dist. **GACHIBOWLI BRANCH:** (1) 787/10514, Mr Guntolu Sudhakar, Anjaiah Nagar, Serilingampally, Hyd. (2) 787/10556, Mr Shaik Dastagiri, Sri Ram Nagar, Kondapur, Hyd. (3) 787/10580, Mr Kaku Madhusudhan, Vinayaka Nagar, Lakshmi Enclave, Hyd. (4) 787/10610, Mrs Gorrenkha Jagadeshwari, HS Darga, Serilingampally, Hyd. (5) 787/10616, Mr S.Balaji Durga, GPRA Campus, Indira Nagar, Gachibowli, Hyd. (6) 787/10620, Mr Dilawar Balakrishna, New Marthanda Nagar, Hafeezpet, Hyd. **YOUSUFGUDA BRANCH:** 787/3735, Mr Sudhakar Khattri, Rahmathnagar, SK Nagar, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

MEDICAL SHOP FOR SALE

★2 BK.Guda Running Medical shop for Sale near KLN Park (East Gate), Nehrunagar, BK Guda, Hyd. Contact: 9705814142. NT-311988

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: చార్‌దామ్ యాత్ర 26 మే, దోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

PLOT FOR SALE

★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ||లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

HOUSE FOR SALE

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె||కాలర్, సె||గార్డ్స్, హౌస్ కీపింగ్ M/F స్టాఫ్ కావలెను. Qly: 10th-P.G. జీ: 15K-25K. స్పాట్ జాయినింగ్ (ఆల్ ఏరియాస్). ఫోన్: 6309433980, 7396900132. NT-327998

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899. NT-311831-All

SECURITY GUARDS & DRIVERS

★ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయడానికి సెక్యూరిటీ సిబ్బంది పురుషులు మరియు స్త్రీలు కావలెను 12 గంటలు జీతం: 13K to 14K మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. 16K జీతం. మదినగూడ, చింతల్, బీఎన్ రెడ్డి, ఎస్ రావు నగర్. ఫోన్: 8500199996. NT-327891

CHANGE OF NAME

★I, VAISHNAVI DEVI BIRESHETTY, R/o: 3-206/1, PLOT-43, NANDI HILLS, R N REDDY NAGAR, MEERRPET, R.R.-500097. CHANGED MY NAME AS **VAISHNAVI BIRESHETTY**, D/o. KRISHNA KUMAR BIRESHETTY NT-339477

★I, SANJAY AGARWAL S/o: OM PRAKASH AGARWAL, R/o: 4-3-76 To 100, Flat. No. 404, 4th Floor, Royal Crown Apts, Ramkote, HYD, TS, 001, CHANGE MY NAME AS **"SANJAY KUMAR AGARWAL"** NT-339478

★I, Humera Siddique W/o Sultan Ahmed Khan Hno: 10-3-69/1/19&20, Humayun Nagar, Royal Colony, Hyderabad, Telangana - 500028, Changed My Name **Humera Siddiqui** W/o Sultan Ahmed Khan NT-339480

I, SURAPARAJU venkata nagaraja Maruthi Kumari w/o. Maddirala Vidya sagar R/o House No. 16-11-18/16 Flat No. 405, MBS RESIDENCY, SALEEM NAGAR COLONY, MALAKPET, HYDERABAD-500036 do hereby declared that i have changed my name as **Maddirala Maruthi kumari** NT-334505

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

: 9182777202 | : 9182777126 | : 9182777805
: 9182777125 | : 9182777806 | : 9182777204
L.B.నగర్ : 9182777209 | : 9182777205

సీడ్స్ సైంటిస్ట్ గ్యాంబ్లింగ్.. 15 మంది అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ)/మేడ్చల్ : ఉన్నతమైన ఉద్యోగంలో ఉండి, దురాశతో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్న ఒక సీడ్స్ సైంటిస్ట్ సహా 15 మందిని సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.53,510తో పాటు రూ.61,620 విలువజేసే గ్యాంబ్లింగ్ కాయిన్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్- మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన పేగినేని రాజేశ్ (40) ఓ సీడ్స్ కంపెనీలో సీనియర్ సైంటిస్ట్. ఆయన గత మూడేండ్లుగా స్థావరాలను మారుస్తూ.. పెద్ద ఎత్తున ప్రొఫెషనల్ గ్యాంబ్లింగ్ నిర్వహిస్తూ, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డాడు. గ్యాంబ్లింగ్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరి వద్ద నుంచి ఒకరోజు అడ్వాన్స్‌గా రూ.20వేలు తీసుకుని, వాటికి బదులుగా గ్యాంబ్లింగ్ ప్లాస్టిక్ కాయిన్స్ ఇస్తాడు. ఒక రోజులో 50 వరకు గేమ్స్ నిర్వహించే నిందితుడు, ప్రతి గేమ్‌కు వెయ్యి రూపాయలు చొప్పున ఆర్గనైజర్ కమీషన్ వసూలు చేశాడు. గత కొన్ని రోజులుగా గుట్టుచప్పుడు కాకుండా కండ్లకోయ టీచర్స్ కాలనీలోని ఫ్లాట్‌నం. 12లో పెద్ద ఎత్తున గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు కండ్లకోయ, టీచర్స్ కాలనీలోని ఫ్లాట్‌నం.12పై దాడులు జరిపి, గ్యాంబ్లింగ్ నిర్వాహకుడైన రాజేశ్‌తో పాటు మరో 14 మందిని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 53,510 నగదుతో పాటు మొత్తం రూ.1.80లక్షల విలువజేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును మేడ్చల్ పోలీసులకు అప్పగించారు.

పనిచేస్తున్న సంస్థకు టోకరా..

ఉద్యోగిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 21: పనిచేస్తున్న సంస్థకు టోకరా వేసి, ఆభరణాలను తన స్నేహితులకు ఇచ్చిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా మండపేట ప్రాంతానికి చెందిన ఎస్ఎస్ఎన్.సందీప్ నిజాంపేటలో నివాసముంటూ జూబ్లీహిల్స్‌లోని కృష్ణా జువెల్లర్స్‌లో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. కస్టమర్లు ఇచ్చిన ఆర్డర్ల మేరకు ఆభరణాలు తయారు చేసిన తర్వాత.. వాటిని డెలివరీ చేసి డబ్బులు తీసుకువస్తుంటాడు. ఈ క్రమంలో రవీంద్ర పెండ్యాల అనే కస్టమర్ ఇచ్చిన ఆర్డర్‌పై రూ.15.85 లక్షల విలువైన ఆభరణాన్ని తయారు చేసిన సంస్థ నిర్వాహకులు.. దానిని డెలివరీ ఇచ్చి డబ్బులు తీసుకురావాలని సందీప్‌కు చెప్పారు. ఈ మేరకు బిల్లు మొత్తాన్ని కస్టమర్ వద్ద నుంచి వసూలు చేసుకున్న సందీప్.. ఆభరణాన్ని వారం రోజుల్లో డెలివరీ చేస్తానని నమ్మించాడు. అయితే, అదే రోజున సాయంత్రం తన స్నేహితులను స్టోర్‌కు పిలిపించిన సందీప్.. కస్టమర్‌కు ఇవ్వాల్సిన ఆభరణాన్ని వాళ్లకు ఇచ్చి పంపించేశాడు. డెలివరీ ఇవ్వాల్సిన ఆభరణం కనిపించడం లేదంటూ మరుసటి రోజున సందీప్ నాటకం ప్రారంభించాడు. ఈ మేరకు సంస్థ నిర్వాహకులు సీసీ ఫుటేజీని పరిశీలించగా.. అసలు విషయం బయటపడింది. ఆభరణాన్ని తీసుకు వచ్చి ఇస్తానంటూ కాలయాపన చేసిన సందీప్ 20 రోజులు గడిచినా తీసుకురాలేదు. దీంతో సందీప్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కృష్ణా జువెల్లర్స్ మేనేజర్ నయీముద్దీన్ ఇచ్చిన ఫిర్యాదుతో ఐపీసీ 420, 408 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో..

మియాపూర్, ఏప్రిల్ 21 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లి ఎల్లమ్మబండకు చెందిన రమేశ్ కంబ్లే (53) కూలీ. ఆదివారం ఉదయం అతడు మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా నిజాంపేట వైపు నుంచి మియాపూర్ వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి రమేశ్‌ను ఢీకొట్టింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. రమేశ్ కుమారుడు సురేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రేపు మద్యం దుకాణాలు బంద్

సిటీబ్యూరో, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): హనుమాన్ జయంతి సందర్భంగా 23న శోభాయాత్ర వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర సాగే మార్గాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. మరోవైపు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని.. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలను మూసి వేయాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కల్లుదుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు మూసి వేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పరారీలో ఉన్న రౌడీ షీటర్ అరెస్ట్

వెంగళరావునగర్,ఏప్రిల్21: పరారీలో ఉన్న రౌడీ షీటర్ తన్ను ఖాన్‌ను మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మొహమ్మద్ నీరాజ్ ఖాన్ అలియాస్ మహమ్మద్ తన్ను అలియాస్ తన్వీర్‌పై 25 కేసులు ఉన్నాయి. జనవరి 20వ తేదీన తమ ఇంట్లో రాళ్లు పడటంతో అడగడానికి వెళ్లిన ముగ్గురు యువకులపై తన్ను ఖాన్, అతడి అనుచరుడు సలీం దాడి చేశారు. కరోనా టైంలో అకారణంగా ఓ వ్యక్తిపై కర్రలతో దాడి చేశాడు. అంతేకాకుండా.. ఎల్లారెడ్డిగూడలో తన నివాసం వద్ద నాలాను కబ్జాచేసి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నాడు. గత జనవరి నెల నుంచి పరారీలో ఉన్న తన్ను ఖాన్‌ను ఎట్టకేలకు మాదాపూర్ వద్ద అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మేకప్ అండ్ కాస్మోటిక్ క్లినిక్‌లపై

ఆరోగ్యశాఖ అధికారుల దాడులు

రెండు క్లినిక్‌లు సీజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): నగరంలో ఎలాంటి అనుమతి లేకుండా మేకప్, కాస్మోటిక్ పేరుతో క్లినిక్‌లను నిర్వహించడమే కాకుండా.. డీసీఏ అనుమతి లేకుండా సంబంధిత ఔషధాలను విక్రయిస్తున్న క్లినిక్‌లపై రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రాయదుర్గ ప్రాంతంలోని దీప్తీ పర్మినెంట్ మేకప్ అండ్ కాస్మోటిక్ క్లినిక్, మాదాపూర్‌లోని వీ- స్పార్క్ వెల్నెస్ క్లినిక్‌ను సీజ్ చేశారు. అధికారుల కథనం ప్రకారం.. గ్రేటర్ పరిధిలోని పలుచోట్ల ఎలాంటి అనుమతులు లేకుండానే బ్యూటీ, మేకప్, కాస్మోటిక్ కేర్ పేరుతో క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. దీంతో కొంత మంది రోగులకు వైద్యం వికటించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఈ నెల 20, 21వ తేదీల్లో నగరంలోని రాయదుర్గం ప్రాంతంలో ఉన్న దీప్తీ పర్మినెంట్ మేకప్ అండ్ కాస్మోటిక్ క్లినిక్, మాదాపూర్‌లోని వీ-స్పార్క్ వెల్నెస్ క్లినిక్‌పై దాడులు నిర్వహించారు. అర్హులైన డెర్మటాలజిస్టులు లేకుండానే గుడ్డిగా చర్మ సంరక్షణ, చర్మ సౌందర్య సంబంధిత చికిత్స నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా డీసీఏ అనుమతి లేకుండానే బ్యూటీ ప్రొడక్ట్స్‌కు సంబంధించిన ఔషధాలు, ఇతర ఉత్పత్తులను సైతం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఆ రెండు క్లినిక్‌ల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

కేబీఆర్ పార్కు వద్ద కలకలం

యువతిని వెంబడించిన దుండగుడు

పట్టుకున్న పార్కు సిబ్బంది

పోలీసులకు అప్పగింత

బంజారాహిల్స్, ఏప్రిల్ 21: వాకింగ్ కోసం పార్కుకు వచ్చిన ఓ యువతికి చేదు అనుభవం ఎదురైంది. గుర్తుతెలియని ఓ యువకుడు ఆమెను వెంబడించాడు. అతడి బారి నుంచి తప్పించుకున్న ఆ యువతి.. పార్కు సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 1లో నివాసముండే యువతి ఆదివారం సాయంత్రం తల్లితో కలిసి కేబీఆర్ పార్కుకు వాకింగ్‌కు వచ్చింది. వాకింగ్ చేస్తుండగా ..అప్పటికే గుర్తుతెలియని ఓ యువకుడు ఆమెను వెంబడిస్తున్నాడు. నిర్మానుష్య ప్రాంతానికి చేరుకోగా, అక్కడికి కూడా రావడంతో ఆమె వేగం పెంచి మరో దారిలో నడుచుకుంటూ వెళ్లింది. అక్కడా ఆమెను అనుసరించడంతో ఆందోళనకు గురైన యువతి తన వద్ద ఉన్న సెల్‌ఫోన్‌తో అతడిని వీడియో తీసింది. దీంతో అతడు అక్కడి నుంచి పారిపోయేందుకు యత్నించగా, పార్కు సిబ్బందికి సమాచారం అందించింది. దీంతో అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో నిందితుడు పశ్చిమ బెంగాల్‌కు చెందిన అబ్దుల్ రహమాన్‌గా గుర్తించారు. నిందితుడు బంజారాహిల్స్‌లో టైలర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తారామతిపేటలో ఉచిత వైద్య శిబిరం

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 21: అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తారామతి పేట గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జోడిమెట్ల వీడీఆర్ రెసిడెన్సీలోని నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత సేవలందించారు. 364 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీవోవో నీలి మా, ఆర్గనైజర్ భరత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు వెంకటేశ్‌యాదవ్, మహేశ్‌గౌడ్, నర్సింహ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

షాద్‌నగర్, ఏప్రిల్ 21: గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం షాద్‌నగర్ బైపాస్ రోడ్డులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నందిగామ మండల కేంద్రానికి చెందిన గోవు మల్లేశ్ (23) సొంత పనుల నిమిత్తం బైకుపై షాద్‌నగర్- కేశంపేట బైపాస్ రోడ్డు వద్దకు వచ్చాడు. రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మల్లేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆస్తి కాజేసేందుకే విగ్రహం డ్రామా

కుట్రకు పాల్పడిన నలుగురి అరెస్టు

వివరాలు వెల్లడించిన సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 21: రాంకోఠిలో శ్రీ కృష్ణుడి విగ్రహం బయటపడిన ఉదంతం మిస్టరీని సుల్తాన్‌బజార్ పోలీసులు తేల్చారు. ఆస్తి కాజేసేందుకే ఈ విగ్రహం డ్రామా అని పోలీసులు నిర్ధారించారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా కేసు మిస్టరీని ఛేదించిన పోలీసులు.. బాధ్యులైన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై ఆదివారం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి వివరాలు వెల్లడించారు. ఈ నెల 19న సుల్తాన్‌బజార్ పీఎస్ పరిధిలో శ్రీకృష్ణుడి విగ్రహం బయటపడిన ఘటనపై నవజీవన్ తపాడియా కళాశాల మేనేజింగ్ ట్రస్టీ సుశీల్ కపాడియా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు కేసు మిస్టరీని ఛేదించారు. మాజీ ఉద్యోగి కావేరి సత్యనారాయణ(70), పెద్దకాడ గంగారాం(27), ఎర్రోళ్ల సాయిలు(40), గువ్వ సాయిలు (40) కలిసి ఈ నెల 17న అర్ధరాత్రి 1 గంట సమయంలో ఇనుపరాడ్‌తో కళాశాల గేట్ తాళం పగులగొట్టి, రామాంజనేయ ఆలయం నుంచి శ్రీకృష్ణుడి విగ్రహాన్ని తీసుకొచ్చారు. ఆ తర్వాత కళాశాలలో తవ్విన గుంతలో ఆ విగ్రహాన్ని ఉంచి.. ఇసుకతో ఆ గుంతను మూసివేశారని వివరించారు. ఇదిలా ఉండగా.. 19న ఉదయం ప్రధాన నిందితుడైన సత్యనారాయణ ఈ విషయాన్ని నీలేష్ కుమార్ ద్వివేదికి తెలిపాడు. ఆ తర్వాత కళాశాల ఆవరణలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని కమలేశ్వర్ శాస్త్రి గుర్తించారు. అమృత్ కపాడియా కళాశాలలో శ్రీ కృష్ణుడి విగ్రహం బయటపడిందన్న వార్త ఒక్కసారిగా వైరల్ కావడంతో.. స్థానికులు ఆ విగ్రహాన్ని చూసేందుకు భారీగా తరలివచ్చారు. నిందితులందరూ కుమ్మక్కై కళాశాల ఆస్తిని కాజేసేందుకే ఈ కుట్రకు తెరలేపారని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. కలకలం రేపిన ఈ ఘటనను 48 గంటల్లో ఛేదించి, నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐలు నరేశ్, కిరణ్ కుమార్‌రెడ్డి, సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

కొనసాగుతున్న తనిఖీలు

రూ.14.63కోట్ల నగదు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 14.63 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.6,90,90,818 విలువజేసే ఇతర వస్తువులు, 20,920.91 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 208 మందిపై కేసులు నమోదు చేసి, 206 మందిని అరెస్టు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 429 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించారని, 284 మందిపై ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 2,920 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్‌రాస్ తెలిపారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.5.88 లక్షల నగదు, రూ .కోటి 62 లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు వివరించారు.

కారు ఢీకొని.. యువకుడి మృతి

కవాడిగూడ, ఏప్రిల్ 21: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడిని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దోమలగూడ ఇన్‌స్పెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం... బాగ్ అంబర్‌పేట రామకృష్ణానగర్‌కు చెందిన సంజయ్(24) ఆదివారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై ట్యాంక్‌బండ్ వైపు వెళ్తుండగా రాణిగంజ్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో సంజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రెండు రోజుల కిందట అదృశ్యమై..

మేడ్చల్, ఏప్రిల్ 21 : మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందాడు. మేడ్చల్ పోలీసుల కథనం ప్రకారం.. నూతన్‌కల్ గ్రామానికి చెందిన నవీన్ (31)కు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు దవాఖానలో చికిత్స చేయించి, మూడు నెలల కింద గ్రామానికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఇంట్లోనే ఉంటూ, రెండు రోజుల కిందట ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. అప్పటి నుంచి కనిపించకుండా పోయాడు. శనివారం సాయంత్రం గ్రామ పెద్ద చెరువులో శవమై తేలాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మహిళపై అఘాయిత్యం.. మృతి

మూసాపేట, ఏప్రిల్ 21: గుర్తు తెలియని ఓ మహిళపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ కథనం ప్రకారం.. కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని విష్ణుప్రియ లాడ్జి పక్కన ఏఆర్ ఫైప్ వర్క్ షాప్ సెల్లార్‌లో ఓ మహిళ (45) మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అప్పటికే మహిళ మృతి చెందినట్లు గుర్తించారు. అక్కడున్న సీసీ కెమెరాలను పరిశీలించగా.. ఆదివారం తెల్లవారుజామున 4.20 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆ మహిళను బలవంతగా సెల్లార్‌లోకి లాక్కెళ్లి, లైంగిక దాడికి పాల్పడటంతో మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ బృందాలు అక్కడికి వచ్చాయి. లభించిన ఆధారాలతో ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

గోల్కొండలో గృహిణి ఆత్మహత్య

మెహిదీపట్నం, ఏప్రిల్ 21: కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ గృహిణి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ సైదులు కథనం ప్రకారం.. గోల్కొండ అలిజాపూర్‌లో నివసించే భాగ్యలక్ష్మి (30) భర్తకు దూరంగా ఉంటూ ఒంటరిగా జీవిస్తున్నది. ఆమె ఇండ్లలో పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నది. ఇదిలా ఉండగా.. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రాంపల్లిలో కారు బీభత్సం

ఇద్దరికి తీవ్ర గాయాలు

కీసర, ఏప్రిల్ 21: కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి, బీభత్సం సృష్టించింది. ఈ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలోని రాంపల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రాంపల్లిలోని ఆర్ఎల్‌నగర్‌లో శనివారం అర్ధరాత్రి కారు అతివేగంగా వచ్చి.. మెయిన్ రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో కారులో ఉన్న కార్తిక్ భరద్వాజ్. కౌశిక్ భరద్వాజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగిపోయింది. ఈ ప్రమాదం తెలుసుకున్న కీసర పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని.. జేసీబీ సహాయంతో కారుపై పడిపోయిన స్తంభాన్ని తొలగించారు. కారులో చిక్కుకున్న ఇద్దరిని కూడా బయటకు తీసి, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.